www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | మంగళవారం,అక్టోబర్6,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:208 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ఐరాసలో గళమెత్తిన అరకు ఎంపీ..

అంతర్జాతీయ వేదికపై తెలుగు మహిళ, అరకు వైసీపీ ఎంపీ గుమ్మ తనుజారాణి తన గళాన్ని వినిపించారు. ఐక్యరాజ్యసమితి (ఐరాస) సాధారణ సభ 81వ సెషన్‌లో భాగంగా జరిగిన పరిపాలన, బడ్జెట్ కమిటీ (ఐదవ కమిటీ) మొదటి అధికారిక సమావేశంలో ఆమె భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రసంగించారు. ఈ కీలక సమావేశంలో ఆమె ఐరాస పనితీరు, ఆర్థిక స్థిరత్వం, సంస్కరణల ఆవశ్యకతపై భారత వాదనలను బలంగా వినిపించారు.ఈ సందర్భంగా తనుజారాణి మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణల ప్రక్రియను నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. ఐరాస ఆర్థికంగా బలంగా ఉండాలంటే సభ్య దేశాలన్నీ తమ వాటాలను ఎలాంటి షరతులు లేకుండా, సకాలంలో, పూర్తిస్థాయిలో చెల్లించాలని ఆమె స్పష్టం చేశారు. కొన్ని దేశాలు నిధులను నిలిపివేయడం లేదా ఆలస్యం చేయడం వల్ల సంస్థ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, దీనిని అధిగమించాల్సిన అవసరం ఉందని సూచించారు.

తెలంగాణలో 120 ఏళ్లకు తర్వాత భూ సర్వే..

- పాస్‌బుక్కుల స్థానంలో 'భూదార్' కార్డులు..
- మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు!
- ఆదిలాబాద్ భూ సమస్యలపై ఉన్నత స్థాయి కమిటీ

దసరా నాటికి మరో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లు



హైదరాబాద్‌సామాన్యుడి అస్త్రం

తెలంగాణ రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రజా ప్రభుత్వం అత్య ంత ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపడుతోందని రె వెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా పర్య టనలో భాగంగా ఆయన మాట్లాడారు. దాదాపు 120 ఏళ్ల క్రితం నిజాం, బ్రిటిష్ కాలంలో జ రిగిన భూ సర్వే తర్వాత, మళ్లీ ఇప్పుడు అ త్యాధునిక టెక్నాలజీతో మూడు విడతల్లో పూ ర్తిస్థాయి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్థిక భారమైనప్పటికీ ప్రజల భవిష్యత్ ప్ర యోజనాల కోసమే ఈ నిర్ణయం తీసు కున్నామని, ఏడాదిన్నరలోనే సర్వే పూర్తి చేసా మని స్పష్టం చేశారు. ప్రతి భూకమతానికి ఎల ోపీఎం నంబర్ కేటాయించి, 'భూదార్' పేరుతో పక్కా పాస్‌బుక్కులు అందిస్తామన్నారు.

ఆదిలాబాద్ భూ సమస్యలపై ఉన్నత స్థాయి కమిటీ:

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఉన్న సంక్లిష్టమైన భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు పొంగులేటి ప్రకటించా రు. ఇప్పటివరకు 7 జిల్లాల్లో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలపై సమీక్షలు పూర్తి చేశామని పేర్కొన్నారు. బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించిన మంత్రి, తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తేల్చిచెప్పారు.

దసరా నాటికి మరో 2 లక్షల ఇందిరమ్మ ఇళు

రాష్ట్రంలో పేదల గృహనిర్మాణ రంగానికి ప్రభు త్వం పెద్దపీట వేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ప్రజా ప్రభుత్వం తరఫున 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, మొత్తం మీద ఇప ్పటివరకు 8 లక్షల ఇళ్లకు అనుమతులు ఇచ్చా మన్నారు. రాబోయే దసరా పండుగ నాటికి మ రో 2 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదా రులకు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

'రామప్ప'కు ముప్పు కలిగించే

మైనింగ్ వద్దు

- ఆలయ సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని
- కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా కావడం దారుణంగా ఉంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



మిగతా 2వ పేజిలో..

జ్ఞానేష్ కుమార్

రాజీనామా చేయాలి

- సర్' ప్రక్రియ అవకతవకలపై నిరంతర కార్యక్రమాలు..
- తెలంగాణలో 'సర్' పేరుతో 90 లక్షల ఓట్లు తీసేశారు: మహేశ్ గౌడ్



మిగతా 2వ పేజిలో..

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు

- ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్
- ఈ కేసులో తనను ఇంప్లీడ్ చేయాలని పిటిషన్ దాఖలు



మిగతా 2వ పేజిలో..

హైదరాబాద్(సామాన్యుడి అస్త్రం

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృ ష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదు దారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీ ఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. తన వాదనలను కూడా పరి గణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆ యన సర్వోన్నత న్యాయస్థానంలో ఇం ప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వా దనలు వినిపించేందుకు తనకు అవ కాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పి టిషన్‌లో కోరారు.

ఫారమ్-6పై సుప్రీంకోర్టు షాకింగ్ కామెంట్స్

- ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదని సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటామన్న సీజేఐ



న్యూఢిల్లీ,సామాన్యుడి అస్త్రం

కొత్త ఓటరుగా నమోదు చేసుకునేం దుకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీల క వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫా రమ్-6కు తాము అనుమతి ఇవ్వ లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్య వహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు.ఫారమ్-6లో అసలు మా ర్పు జరిగిందా? జరిగితే ఎవరు చే శారు?అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది."సవరించిన ఫారమ్-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.అయితే ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది.

మిగతా 2వ పేజిలో..

ప్రత్యేక పాలసీకి తెలంగాణ

సర్కార్ ప్లాన్

ఫ్యూచర్ సిటీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు



హైదరాబాద్‌సామాన్యుడి అస్త్రం

తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్య లు చేపడుతోంది. ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక పాలసీ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజ య్ జాజు అధికారులను ఆదేశిం చారు. తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.ఇప్పటికే యూనివ ర్సిటీ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్‌తో పాటు మరో నాలుగు అంతర్జాతీయ యూనివ ర్సిటీలు ఫ్యూచర్ సిటీలో క్యాంప స్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపినట్లు అధికారులు సీఎస్‌కు తెలిపారు.విదేశీ వర్సిటీలను ఆహ్వా నించడం, అవసరమైన మౌలిక వ సతులు కల్పించడం, పెట్టుబడు లకు అవకాశం కల్పించడం, అను మతులు సులభతరం చేయడం, వి ద్యా కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను పాలసీలో చేర్చాలని స ంజయ్ జాజు సూచించారు.

తెలంగాణ విద్యార్థులకు అంతర్జా తీయ ప్రమాణాలతో విద్య, పరి శోధన, నై పుణ్యాభివృద్ధి అవకా శాలు అందేలా చర్యలు తీసుకో వాలని చెప్పారు.

మిగతా 2వ పేజిలో..

లాభాల్లో ముగిసిన

స్టాక్ మార్కెట్లు

ఆర్బీఐ పాలసీ నిర్ణయంపై ఇన్వెస్టర్ల దృష్టి

హైదరాబాద్ సామాన్యుడి అస్త్రం

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో ము గిశాయి. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న నష్టాల పరంపరకు నేటి ట్రేడింగ్‌తో తెరపడింది. అ ంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం, ఇన్వెస్టర్లలో కొనుగోళ్ల ఆసక్తి పెరగడం తో కీలక సూచీలు లాభాల బాట పట్టాయి.ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 96.30 వద్ద బలహీనంగా ట్రేడ్ అయింది.



మిగతా 2వ పేజిలో..

లండన్-షికాగో విమానంలో ఎమర్జెన్సీ

నిమిషాల్లో 28,000 అడుగులు కిందకు

హైదరాబాద్‌సామాన్యుడి అస్త్రం

లండన్ నుంచి అమెరికాలోని షికాగోకు వెళుతున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో సోమవారం అత్య వసర పరిస్థితి తలెత్తింది. ఐర్లాండ్ మీదుగా ప్ర యాణిస్తున్న సమయంలో విమానం ఎమర్జెన్సీ ప్రక టించింది. వెంటనే పైలట్లు 7700 ఎమర్జెన్సీ కోడ్‌ను యాక్టివేట్ చేసి.. విమానాన్ని 37,000 నుంచి సు మారు 9,000 అడుగుల కిందకు దించారు. నిమి షాల్లో ఏకంగా 28,000 అడుగులు కిందకు రావ డం గమనార్హం.



మిగతా 2వ పేజిలో..

గెలిస్తే భేష్.. ఓడితే నిందలా?

- ఈసీపై నమ్మకం లేకపోతే ముగ్గురు సీఎంలతో రాజీనామా చేయించాలి
- చొరబాటుదార్ల ఓట్లు తొలగిస్తుంటే ఎందుకింత కడుపుమంట
- బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు ఫైర్
- వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను జయప్రదం చేయాలని పిలుపు



మిగతా 2వ పేజిలో..

హైదరాబాద్(సామాన్యుడి అస్తం

కాంగ్రెస్ గెలిస్తే ఎన్నికల సంఘం(మంచిది.. ఓడిపోతే మా త్రం నిందలు వేయడం ఆ పార్టీ నేతలకు అలవాటుగా మారి ంది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావుమం డిపడ్డారు. దేశంలో జరిగిన ఎన్నికలు చెల్లవనుకుంటే తెల ంగాణ, కేరళం, హిమాచల్‌ప్రదేశ్ముఖ్యమంత్రుల చేత రాజీ నామా చేయించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు) సవాల్ విసిరారు. ప్రధాని నరేంద్రమోదీని() చూసి ఓర్వలేక, నెహ్రూ కుటుంబంలోని వ్యక్తి ప్రధాని కావడం లేదనే అ క్కసుతో ఎన్నికల వ్యవస్థపై ఇండియా కూటమి విషప్రచారం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

‘రామప్ప’కు ముప్పు కలిగించే మైనింగ్ వద్దు



మొదటి పేజీ తరువాయి

‘భూములు దోచుకోవడం అయిపోయింది.. ఇప్పుడు భూమి లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతోంది’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. సోమవారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం దారుణంగా ఉందన్నారు. మీటర్ల కొద్ది లోతులో తవ్వకాలు, బ్లాస్టింగ్స్ చేయడంతో తెలంగాణ శిల్పకళకు ప్రతిరూపం, యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి, రామప్ప చెరువుకు తీవ్ర ముప్పు వాటిల్లనుందన్నారు. వారసత్వ సంపదను ధ్వంసం చేసే ఈ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని చెప్పారు. ప్రఖ్యాత రామప్ప దేవాలయానికి హాని చేసే ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

‘రామప్ప’కు సింగరేణి మైనింగ్‌తో ముప్పు లేదు

ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి సింగరేణి మైనింగ్‌తో ముప్పు పొంచి ఉందని వస్తున్న వార్తలు కేవలం అపోహలు, అవాస్తవాలు మాత్రమే అని సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. సింగరేణి ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్‌లో చేపట్టాలని తలపెట్టిన వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు విషయంలో సమగ్రంగా శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాతే ముందుకు వెళ్లాలని నిర్ణయించామని పేర్కొంది. ఈ విషయంలో భారత పురావస్తు శాఖ, ఇతర ప్రతిష్టాత్మక సంస్థలు శాస్త్రీయంగా అధ్యయనం చేసి ఇచ్చే నివేదికల ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకున్నట్టు యాజమాన్యం స్పష్టం చేసింది. బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణి.. ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప ఆలయానికి ఎలాంటి పరిస్థితుల్లోనూ నష్టం చేకూర్చబోదని, వారసత్వ సంపద పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేసింది.

జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పేరుతో 90 లక్షల ఓట్లు తీసేశారని కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ (ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ప్రజాసంఘాలు, ఎన్జీవోలు, కుల సంఘాలకు, ఓట్లు గల్లంతైన వారి ఓట్లను పరిరక్షించుకునే విధంగా లేఖ రాస్తామని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ అధ్యక్షతన ఈరోజు (సోమవారం) ఢిల్లీలో కీలక సమావేశం జరిగిందని చెప్పుకొచ్చారు.

సర్’ ప్రక్రియ అవకతవకలపై నిరంతర కార్యక్రమాలు..

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ‘సర్’ ప్రక్రియ అవకతవకలపై చర్చించామని తెలిపారు. రానున్న రెండు నెలల పాటు నిరంతర కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించామని అన్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒత్తిడితోనే ఎన్నికల కమిషనర్ ఇలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి..

వెంటనే కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. ఈ నెల 6,7వ తేదీల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తామని వెల్లడించారు. అక్టోబరు 8వ తేదీన లోక్‌భవన్ ఎదుట ఆందోళన నిర్వహిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

గెలిస్తే భేష్.. ఓడితే నిందలా?

మొదటి పేజీ తరువాయి

గతంలో కాంగ్రెస్ పాలించిన రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో చొరబాటు దారులు ప్రవేశించి ఇక్కడే స్థిరపడ్డారని.. అడ్డదారిలో రేషన్ కార్డులు పొంది, ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశ పౌరుడైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభిస్తుందని, కానీ బంగ్లాదేశ్, బర్మా వంటి దేశాల నుంచి అక్రమంగా వచ్చిన వారు అందుకు అర్హులు కారని స్పష్టం చేశారు.

‘సర’ ప్రక్రియలో కోట్లాది మంది అక్రమ చొరబాటుదారుల పేర్లు వెలుగుచూస్తున్నాయని, తెలంగాణలో ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలోనే సుమారు 30 వేల మంది రోహింగ్యాలు, అక్రమ ఓటర్లు ఉన్నట్లు తేలిందన్నారు. చొరబాటుదారుల పేర్లను జాబితా నుంచి తొలగిస్తుంటే ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్, ‘ఇండి’ కూటమి నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని రాంచందర్‌రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఆరు గ్యారంటీలతో పాటు మిగతా ఏ ఒక్క హామీని అమలు



చేయలేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుభరోసా, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు, ఉపాధ్యాయ నియామకాలు, ఉద్యోగుల పదోన్నతులు అటకెక్కాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం బాగుపడితే, కాంగ్రెస్ పాలనలో రేవంత్‌రెడ్డి అండ్ బ్రదర్స్ దోచుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారని ఆరోపించారు. కేవలం కమీషన్లు, కాంట్రాక్టులు, ఢిల్లీకి ముడుపులు పంపడంలోనే కాంగ్రెస్ నేతలు మునిగిపోయా రని విమర్శించారు. కేసీఆర్ కుటుంబంలో అక్రమ ఆస్తుల పంపకాల కోసం పంచాయితీలు నడుస్తుండగా.. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోపిడీపై పరస్పరం నిందించుకుంటూ నాటకం ఆడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణను కాపాడే సత్తా ఒక్క బీజేపీకే ఉంద ని ప్రజలు బలంగా నమ్ముతున్నారని, అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో హిందువులకు, హిం దూ సాంస్కృతిక విలువలపై తీవ్ర అన్యాయం జరుగుతోందని రాంచందర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నికల ప్రచారంలో ‘ముస్లిం ఈజ్ కాంగ్రెస్.. కాంగ్రెస్ ఈజ్ ముస్లిం‘ అంటూ వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. నేడు హిందూ దేవతలను, భక్తుల విశ్వాసాలను, ఆచారాలను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారుఓటు బ్యాంకు రాజకీయాల కోసమే రేవంత్‌రెడ్డి కోట్లాది మంది భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, మల్కాజిగిరి, దిల్‌సుఖ్‌నగర్ సంతోషిమాత ఆలయాలపై జరిగిన దాడుల్లో కుట్ర దాగి ఉందన్నారు. దాడులు జరిగినప్పుడల్లా నిందితుడికి మతిస్థిమితం లేదంటూ కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం రివాజుగా మారిందన్నారు.

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు..

మొదటి పేజీ తరువాయి

బాధితుడిగా తన వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి

కేసును కొట్టివేయాలన్న రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ వేళ ఈ పరిణామం

పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం, విచారణ వాయిదా

ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50



లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో ట్రీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

ప్రత్యేక పాలసీకి తెలంగాణ సర్కార్ ప్లాన్



మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థల ఏర్పాటుకు తెలంగాణ కీలక చర్యలు

ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటుకు ప్రత్యేక పాలసీ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచన

‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్’పైనా సమీక్ష

ప్రతిపాదిత వర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరిపి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నాటికి ఈ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు.ఇదే సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్’పైనా సమీక్షించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దశలవారీగా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2027 డిసెంబర్ నాటికి 67 పాఠశాలలను పూర్తి చేయాలని, 2028 జూన్ నాటికి ఈ సంఖ్యను 87కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారుఒక్కో పాఠశాలను సుమారు 26 ఎకరాల్లో నిర్మించనున్నారు. క్రీడా మైదానాలు, హాస్టళ్లు, సిబ్బంది క్వార్టర్లు, ఆధునిక వంటశాలలు, డిజిటల్ తరగతి గదుల వంటి సదుపాయాలు కల్పించనున్నారు. నిర్మాణ పనులను క్రమం తప్పకుండా సమీక్షించి, నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

మొదటి పేజీ తరువాయి

నాలుగు రోజుల వరుస నష్టాలకు తెరదించిన స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 472 పాయింట్లు, నిఫ్టీ 133 పాయింట్ల లాభంతో ముగింపు

నిఫ్టీకి 22,600 స్థాయి వద్ద కీలక నిరోధం ఉందని చెప్పిన నిపుణులు

కన్స్యూమర్, ఎఫ్ఎంసీజీ రంగాల షేర్లలో కొనుగోళ్ల జోరు

మార్కెట్ సాంకేతిక అంశాలను విశ్లేషిస్తే, నిఫ్టీ ట్రేడింగ్ సమయంలో 22,580–22,600 పాయింట్ల కీలక స్థాయిని పరీక్షించినప్పటికీ, ముగింపు సమయానికి ఆ స్థాయి దిగువనే నిలిచింది. నిఫ్టీ ఈ నిరోధాన్ని అధిగమిస్తే 22,800 పాయింట్ల వరకు కోలుకునే అవకాశం ఉందని, లేనిపక్షంలో 22,400 స్థాయి వద్ద మద్దతు లభించవచ్చని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.నేటి ట్రేడింగ్‌లో ఐటీసీ, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. రంగాల వారీగా పరిశీలిస్తే, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ సూచీలు రాణించాయి. మరోవైపు, హెల్త్‌కేర్, ఫార్మా రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా లాభాల్లోనే ముగియడం గమనార్హం.అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తక్షణమే పెంచకపోవచ్చనే అంచనాలతో అంతర్జాతీయ మార్కెట్లలో సెంటిమెంట్ మెరుగుపడింది. దీని ప్రభావం దేశీయ మార్కెట్లపై కూడా సానుకూలంగా కనిపించింది. అయితే, బుధవారం ఆర్బీఐ పాలసీ సమీక్ష జరగనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 96.30 వద్ద బలహీనంగా ట్రేడ్ అయింది. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించాలని, మార్కెట్ పతనమైనప్పుడు నాణ్యమైన షేర్లలో పెట్టుబడులు పెట్టడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

లండన్-షికాగో విమానంలో ఎమర్జెన్సీ..

మొదటి పేజీ తరువాయి

ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌రాడార్24 ప్రకారం.. బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం బీఏ295 అట్లాంటిక్ మీదుగా ప్రయాణిస్తుండగా ఎమర్జెన్సీ అలర్ట్ వచ్చింది. బోయింగ్ విమానం ఒక్కసారిగా కిందికి దిగడం, ఎమర్జెన్సీ కోడ్ పంపడంతో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది.7700 కోడ్‌ను విమాన సిబ్బంది సాధారణ అత్యవసర పరిస్థితిని సూచించేందుకు ఉపయోగిస్తారు. ఈ కోడ్ వచ్చినప్పుడు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి విమానానికి ప్రాధాన్య సహాయం అందుతుంది. అయితే అత్యవసర పరిస్థితికి కారణం ఏంటో ఈ కోడ్ ద్వారా తెలియదు. సాంకేతిక సమస్య, ప్రయాణికుడికి వైద్య అత్యవసర పరిస్థితి లేదా ఇతర కారణాలతోనూ ఈ కోడ్‌ను ఉపయోగించవచ్చు.బీఏ295 ఘటనకు అసలు కారణాన్ని బ్రిటిష్ ఎయిర్‌వేస్ వెంటనే వెల్లడించలేదు. విమానం పరిస్థితి, ఆ తర్వాతి ప్రయాణ మార్గంపై మరిన్ని వివరాలు రావాల్సి ఉంది.ఇటీవల ఫ్లైదుబాయ్ విమానం ఎఫ్‌జెడ్1073లో జరిగిన ఘటన తర్వాత మరో విమానం ఎమర్జెన్సీ ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది.

హైదరాబాదు లబ్ధిదారులకు అల్టిమేటం.. 9లోగా రూ.లక్ష కట్టకపోతే ఇందిరమ్మ ఇల్లు రద్దు!



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం తుది హెచ్చరిక
అక్టోబరు 9 లోగా లక్ష రూపాయలు చెల్లించాలని ఆదేశం
గడువు దాటితే ప్రొవిజినల్ అలాట్‌మెంట్ రద్దు చేస్తామని స్పష్టీకరణ
ఇప్పటికే 59 శాతం మంది లబ్ధిదారుల చెల్లింపులు పూర్తి
ఖాళీ అయ్యే ఇళ్లు వెయిటింగ్ లిస్టులో ఉన్నవారికి కేటాయింపు

హైదరాబాద్, అక్టోబర్5,సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్ నగరంలో క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల టవర్ల లబ్ధిదారులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు కీలక ప్రకటన చేసింది. లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సిన లక్ష రూపాయల మొత్తానికి అక్టోబరు 9వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువులోగా డబ్బు చెల్లించని వారి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లను ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే రద్దు చేస్తామని స్పష్టం చేసింది.తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి.గౌతమ్ ఆదివారం ఈ వివరాలు వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 5,501 మందికి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయగా, ఇప్పటివరకు 3,271 మంది (దాదాపు 59.46 శాతం) మాత్రమే తమ చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే స్పందించి, గడువులోగా ఆన్‌లైన్‌లో చెల్లింపులు పూర్తి చేయాలని ఆయన కోరారు.అక్టోబరు 9 తర్వాత గడువును పొడిగించే ప్రసక్తే లేదని కమిషనర్ గౌతమ్ తేల్చిచెప్పారు. గడువులోగా చెల్లించడంలో విఫలమైన వారి కేటాయింపులను రద్దు చేసి, ఆ ఖాళీలను వెయిటింగ్ లిస్టులో ఉన్న సుమారు 35 వేల మంది అర్హులైన దరఖాస్తుదారులకు కేటాయిస్తామన్నారు. రాబోయే నెలల్లో లాటరీ పద్ధతిలో ఈ కేటాయింపులు ఉంటాయని ఆయన వివరించారు.అయితే, ప్రభుత్వం ఆన్‌లైన్‌లో డబ్బు చెల్లించాలని చెబుతుండటంతో, ఆ పద్ధతి తెలియని పలువురు లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పథకం, కేటాయింపు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం లబ్ధిదారులు తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ు+ఎడ్.వశ్రీుఅస్ట్రుఱు.స్ట్రశీజ.అఅను సందర్శించాలని లేదా హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ 040-24603572లో సంప్రదించాలని అధికారులు సూచించారు. కేటాయింపుదారులకు వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు ు+ఎదీూూ పేరుతో ూమీూ, వాట్సాప్ ద్వారా కూడా సమాచారం పంపుతున్నట్లు వారు తెలిపారు.

మేడిపల్లిలో భారీ దోపిడీ.. 11 నిమిషాల్లో రూ.2.5 కోట్లు లూటీ!



క్యారెట్‌లేన్ షోరూంలో భారీ చోరీ
ఏడుగురు దుండగులు పక్కా ప్రణాళికతో దోపిడీ
బిహార్‌కు చెందిన ముఠా పనేనని అనుమానం
పాత ఉద్యోగుల ప్రమేయంపై కూడా పోలీసుల విచారణ

హైదరాబాద్, అక్టోబర్5,సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్ శివారు మేడిపల్లిలో భారీ దోపిడీ జరిగింది. టాటా గ్రూప్‌కు చెందిన క్యారెట్‌లేన్ ఆభరణాల షోరూంలోకి చొరబడిన దుండగులు, కేవలం 11 నిమిషాల వ్యవధిలోనే సుమారు రూ.2.5 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఉన్న ఈ షోరూంలోకి మాస్కులు ధరించిన ఏడుగురు దొంగలు సోమవారం తెల్లవారుజామున 4:07 గంటలకు చొరబడ్డారు. ముందుగా బయట ఉన్న సీసీ కెమెరా, అలారం వైర్లను కత్తిరించి, ఇనుప రాడ్లతో షట్టర్ తాళాలు పగలగొట్టారు. అనంతరం ఒక వ్యక్తి అద్దం పగలగొట్టి లోపలికి ప్రవేశించగా, మిగిలిన ఆరుగురు బయట కాపలా కాశారు. లోపలికి వెళ్లిన వ్యక్తి కేవలం ఐదు నిమిషాల్లోనే 580 బంగారు ఆభరణాలను రెండు బ్యాగుల్లో సర్దుకుని బయటకు వచ్చాడు. ఉదయం 4:18 గంటలకు నిందితులందరూ అక్కడి నుంచి పరారయ్యారుఉదయం 7 గంటల సమయంలో వాచ్‌మ్యాన్ షట్టర్ తెరిచి ఉండటాన్ని గమనించి, షోరూం ఫ్రాంచైజీ యజమాని సుబ్రహ్మణ్యంకు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించి, నిందితుల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.దోపిడీ జరిగిన తీరును బట్టి ఇది పక్కా ప్రణాళికతో జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

సీజ్‌తో సరి కాదు.. ‘సంస్కృతి’ లెక్క తేల్చాల్సిందే!





- **విద్యార్థి నాయకుల వరుస ఫిర్యాదులతో ఇంటర్నేషనల్ స్కూల్‌కు తాళం**
- **అనుమతుల నుంచి ఫీజుల వరకు సమగ్ర విచారణకు డిమాండ్**
- **తప్పిదాలు తేలితే యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థి**

సంఘాలు

సామాన్యుడి అస్త్రం / కొండాపూర్ :

కొండాపూర్‌లోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవహారంలో ఎట్టకేలకు విద్యాశాఖ చర్యలకు దిగింది. గోల్డెన్ తులిప్ ప్రాంతంలో కొనసాగుతున్న ఈ పాఠశాల నిర్వహణ, అనుమతులు, నిబంధనలపై విద్యార్థి సంఘాల నాయకులు వరుసగా చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో డిఈఓ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి మండల ఎంఈఓ వెంకటయ్య ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులు పాఠశాలను మూసివేసి సీజ్ చేశారు.అయితే స్కూల్‌కు తాళం వేయడంతోనే కథ ముగిసిపోకూడదని, అసలు ఈ పాఠశాల ఇన్నాళ్లు ఏ అనుమతులతో కొనసాగింది? సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులన్నీ ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే కార్యకలాపాలు సాగాయా? అనే అంశాలను సమగ్రంగా విచారించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

1500 మంది విద్యార్థులు.. 4000 గజాల్లో స్కూల్!

విద్యార్థి నాయకులు వెల్లడించిన వివరాల ప్రకారం సుమారు 4,000 గజాల స్థలంలో, దాదాపు 1,500 మంది విద్యార్థులతో పాఠశాల కొనసాగుతోంది. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన సంస్థ విషయంలో కేవలం సీజ్‌తో సరిపెట్టకుండా, పాఠశాల నిర్వహణకు అవసరమైన అనుమతులన్నింటినీ శాఖల వారీగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.ప్రధానంగా విద్యాశాఖ గుర్తింపు, భవన వినియోగానికి సంబంధించిన అనుమతులు, విద్యార్థుల భద్రతకు అవసరమైన ప్రమాణాలు సహా వర్తించే అన్ని నిబంధనలను పరిశీలించి ఏ అనుమతి ఉంది? ఏది లేదు? ఎక్కడ నిబంధనల ఉల్లంఘన జరిగింది? అనే వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఫీజుల లెక్క కూడా తేల్చండి

పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇప్పటివరకు ఎంత ఫీజు వసూలు చేశారు? ఏయే పేర్లతో వసూళ్లు జరిగాయి? వాటికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలను కూడా విచారణ పరిధిలోకి తీసుకురావాలని విద్యార్థి నాయకులు కోరుతున్నారు.పాఠశాల సీజ్ నేపథ్యంలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల విద్యకు అంతరాయం కలగకుండా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచిస్తున్నారు. యాజమాన్యంపై చర్యలు తీసుకునే క్రమంలో విద్యార్థుల భవిష్యత్తు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొంటున్నారు.

తప్పిదాలు తేలితే కేసులు పెట్టాలి

విచారణలో నిబంధనల ఉల్లంఘనలు లేదా ఇతర చట్టవిరుద్ధ అంశాలు నిర్ధారణ అయితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో సరిపెట్టకుండా, వర్తించే చట్టాల ప్రకారం చట్టపరమైన, అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.అదే సమయంలో స్కూల్‌ను సీజ్ చేయడానికి దారితీసిన అధికారిక కారణాలు, తనిఖీల్లో గుర్తించిన అంశాలు, యాజమాన్యానికి గతంలో ఇచ్చిన నోటీసులు, వాటికి యాజమాన్యం ఇచ్చిన సమాధానాలు తదితర వివరాలను విద్యాశాఖ వెల్లడిస్తేనే మొత్తం వ్యవహారంపై స్పష్టత వస్తుందని అంటున్నారు.

‘తాళం వేశారు.. ఇక వదిలేయం’

సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలంటూ తాము కొంతకాలంగా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నామని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. స్కూల్ సీజ్ కావడం తమ పోరాటంలో ఒక దశ మాత్రమేనని, పూర్తి విచారణ జరిపి తుది చర్యలు ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ పోరాటంలో బైరు నాగరాజు గౌడ్ -- నవ తెలంగాణ స్టూడెంట్ యూనియన్, ఓయూ శంకర్ -- టీవీవీ /ఓయూ జేఏసీ, రణధీర్ రెడ్డి, బబ్లు గౌడ్ (జస్వంత్) బీసీ సంఘం, బొప్పని ఈశ్వర్ బహుజన సంఘ్, గణేష్ ఓయూ జేఏసీ తదితరులు పాల్గొని విద్యాశాఖకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు.

స్పాన్సర్‌షిప్‌లతో గ్లోబల్ సమ్మిట్.!

ప్రభుత్వ నిధులు లేకుండా నిర్వహించేలా ప్లాన్
పలు కంపెనీలతో స్పాన్సర్‌షిప్ చేయించాలని యోచన
గతేడాదిని మించి పెట్టుబడులు తీసుకువచ్చేలా ప్రణాళిక

హైదరాబాద్, అక్టోబరు 05 సామాన్యుడి అస్త్రం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్’ను ఈసారి ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా నిర్వహించేలా అధికార వర్గాలు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాయి. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న ఈ సదస్సును పూర్తిగా కార్పొరేట్ స్పాన్సర్‌షి?పల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వ ఉన్నత స్థాయి వర్గాల అంతర్గత సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన పలు సమ్మిట్ల తరహాలోనే ఈ సదస్సును ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఈ వ్యూహంలో భాగంగా దేశవిదేశాల్లో నిర్వహించ తలపెట్టిన రోడ్ షోలనే ప్రధాన వేదికలుగా మలుచుకోనున్నారు.విదేశీ రోడ్ షోల పర్యవేక్షణ కోసం ఇప్పటికే ప్రత్యేక కమిటీని ఏర్పాటు



చేయగా, మరికొంత మందిని కూడా ఇందులో భాగస్వామ్యం చేయనున్నారు. ఏయే ప్రాంతాల్లో రోడ్ షోలు నిర్వహించాలి, అక్కడి నుంచి స్పాన్సర్‌షి?పలను ఎలా రాబట్టాలనే అంశంపై ఈ కమిటీ సమగ్ర కార్యాచరణ రూపొందిస్తోంది. సదస్సుకు హాజరయ్యే దిగ్గజ కంపెనీలు స్పాన్సర్‌షిప్ ఇవ్వడానికి ముందుకు వచ్చే అవకాశం ఉండటంతో, అలాంటి సంస్థలను ముందుగా గుర్తించి, ప్రత్యేకంగా సంప్రదింపులు జరపాలని నిర్ణయించారు. మరోవైపు, గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన సమ్మిట్ ద్వారా వచ్చిన పెట్టుబడుల కంటే ఈసారి మరికొంత ఎక్కువగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేకంగా వ్యూహాలను అమలు చేస్తోంది. రాష్ట్రానికి వచ్చే కంపెనీలకు రాయితీలు, ప్రోత్సాహకాల విషయంలో ప్రత్యేక వెసులుబాట్లు, సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

మహిళా జర్నలిస్టుల పట్ల ఢిల్లీ పోలీసుల తీరును ఖండిస్తున్నాం

హైదరాబాద్, అక్టోబరు 5 సామాన్యుడి అస్త్రం

ముగ్గురు మహిళా జర్నలిస్టుల పట్ల ఢిల్లీ పోలీసులు అనుసరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఫోరం ఫర్ కానిస్టిట్యూషనల్ డెమోక్రసీ (ఎఫ్‌సీడీ) పేర్కొంది. ఈ మేరకు ఎఫ్‌సీడీ కన్వీనర్ కె.రామచంద్రమూర్తి, సభ్యులు జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్‌లు జి.హరగోపాల్, శాంతాసిన్హా, రమామెల్కోటే, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివ?సరెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.జ్యోతికిరణ్ సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.మహిళలను వేధించారనే ఆరోపణలు

ఏపీ స్పెషల్ టెట్ హాల్ టికెట్లు విడుదల..

రేపటి నుంచి అధికారిక వెబ్‌సైట్ల ద్వారా డౌన్‌లోడ్

అక్టోబర్ 11 నుంచి 21 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు

మొత్తం 68,420 మంది టీచర్లు హాజరు

నవంబర్ 15న ఫలితాల వెల్లడి



అమరావతి,అక్టోబర్5సామాన్యుడి అస్త్రం

ఏపీ స్పెషల్ టెట్-2026 హాల్ టికెట్లు విడుదల.. పరీక్షల షెడ్యూల్ ఇదే!

ఆంధ్రప్రదేశ్‌లో ఇన్-సర్వీస్ టీచర్ల కోసం నిర్వహించనున్న స్పెషల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)-2026 హాల్ టికెట్లను విడుదల చేసినట్లు టెట్ కన్వీనర్ కృష్ణారెడ్డి ప్రకటించారు. అభ్యర్థులు అక్టోబర్ 5వ తేదీ నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 68,420 మంది టీచర్లు దరఖాస్తు చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం, ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు కంప్యూటర్ ఆధారిత పద్ధతిలో (సీబీటీ) పరీక్షలు జరగనున్నాయి. ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. మొదటి సెషన్ ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలని అధికారులు సూచించారుఅభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్లయిన -ఎంవ.ఖజూ.స్త్రశీజ.అఅ-, ౯౨2ఎంఎ.ఖజూఎటం0.అఅ- నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తమ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ లాగిన్ వివరాలు మర్చిపోయినట్లయితే 'నో యువర్ యూజర్ ఐడీ' లేదా 'ఫర్గాట్ పాస్‌వర్డ్' ఆప్షన్ల ద్వారా వాటిని తిరిగి పొందవచ్చని అధికారులు వివరించారు. 2011కు ముందు నియమితులై, టెట్ అర్హత లేని ఇన్-సర్వీస్ టీచర్ల కోసం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ స్పెషల్ టెట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలో సాధించిన అర్హత కేవలం ప్రస్తుత సర్వీసు కొనసాగింపు లేదా ప్రమోషన్లకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. పరీక్షల అనంతరం అక్టోబర్ 24న ప్రాథమిక కీ, నవంబర్ 10న తుది కీ విడుదల చేసి, నవంబర్ 15న ఫలితాలను ప్రకటించనున్నారు.

పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఇంద్రకీలాద్రిపై ప్రధాని మోదీ పేరిట పూజలు



మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం

పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఎంపీ లింగమనేని రమేశ్ పూజల నిర్వహణ

అమ్మవారికి విశిష్టమైన ఖడ్గమాల అర్చన జరపనున్న ఎంపీ

ప్రధానికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్ష

అమరావతి,అక్టోబర్5,సామాన్యుడి అస్త్రం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 7వ తేదీన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రధాని మోదీ పేరిట ఈ పూజా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ ఈ పూజలను నిర్వహిస్తున్నారు2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రధాని మోదీ ప్రజా ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుంచి 2014లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, 25 ఏళ్లుగా తన సేవలను దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని, ప్రధాని మోదీకి అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు లభించాలని, ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు జరపనున్నారు. దేశాన్ని 'వికసిత్ భారత్' లక్ష్యం వైపు నడిపిస్తున్న ఆయన నాయకత్వం మరింత బలోపేతం కావాలన్నది ఈ పూజల ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా అక్టోబర్ 7వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారి అంతరాలయంలో అత్యంత విశిష్టమైన 'ఖడ్గమాల అర్చన'ను ప్రధాని పేరిట జరపనున్నారు. జగద్గురువు ఆది శంకరాచార్యులు ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టించిన శ్రీచక్రానికి ఖడ్గమాల స్తోత్రంతో పూజలు నిర్వహిస్తే అమ్మవారి అనుగ్రహంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, రక్షణ, శాంతి, సంకల్పసిద్ధి కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ప్రధాని మోదీ నిరంతర దేశ సేవకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయన నాయకత్వంలో భారతదేశం మరింత సుసంపన్నమైన, ఆత్మనిర్భర దేశంగా ఎదగాలన్న సంకల్పంతో ఎంపీ లింగమనేని రమేశ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజల ద్వారా ప్రధానికి సంపూర్ణ ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు లభించాలని ఆకాంక్షించారు.

పోలవరం బాలిక మృతి: సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు



పోలవరం జిల్లాలో క్లోరోక్విన్ మాత్ర వేసుకుని మాదివి జమున అనే బాలిక మృతి

అదే గ్రామంలో మరో 52 మంది అస్వస్థత

ఆసుపత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్

కేసు దర్యాప్తును నిశితంగా పర్యవేక్షించాలని ఏపీ హైకోర్టుకు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం

అమరావతి,అక్టోబర్5సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లాలో మలేరియా నివారణ మాత్ర వేసుకున్న ఏడేళ్ల బాలిక మృతిచెందిన ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసు దర్యాప్తును నిశితంగా పర్యవేక్షించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆదేశించింది. దీంతో ఈ విషాద ఘటనపై జరుగుతున్న విచారణ ప్రక్రియ న్యాయస్థానం పర్యవేక్షణలోకి వచ్చింది.పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం గ్రామంలో గత నెలలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో మలేరియా కేసులు వెలుగు చూడటంతో ఆరోగ్య సిబ్బంది సెప్టెంబర్ 1న మలేరియా నివారణ డ్రైవ్ చేపట్టారు. లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది 71 మందికి క్లోరోక్విన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే, రెండో తరగతి చదువుతున్న మాదివి జమున (7) అనే కోయ గిరిజన బాలికకు కూడా మాత్ర ఇచ్చారు. అది వేసుకున్న కొన్ని గంటలకే ఆ చిన్నారి అస్వస్థతకు గురై మరణించింది.ఈ ఘటనలో జమునతో పాటు మరో 52 మంది గ్రామస్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఎక్కువ మంది చిన్నారులే. వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం వీరిలో 28 మందిని తెలంగాణలోని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారంతా కోలుకుని మరుసటి రోజే డిశ్చార్జ్ అయ్యారు.ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నివేదిక కోసం దర్యాప్తు అధికారులు ఎదురుచూస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. జమున మృతికి, ఇతర గ్రామస్థుల అస్వస్థతకు కచ్చితమైన కారణం తెలుసుకోవడంలో ఈ ఫోరెన్సిక్ నివేదిక కీలకం కానుంది.

ఏపీలో మూడు రోజులపాటు వర్షాలు!



తమిళనాడు నుంచి అరేబియా సముద్రం వరకు విస్తరించిన ద్రోణి

ఏపీలో రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

కోస్తా, రాయలసీమల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు

గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం

రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

అమరావతి,అక్టోబర్5,సామాన్యుడి అస్త్రం

తమిళనాడు, కేరళ మీదుగా అరేబియా సముద్రం వరకు విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది.అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం, మన్నార్ గల్ఫ్ నుంచి ఉత్తర కేరళ మీదుగా తూర్పు మధ్య అరేబియా సముద్రం వరకు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీనికితోడు, దక్షిణ కర్ణాటక పరిసరాల్లోని ఉపరితల ఆవర్తనం కూడా ఈ ద్రోణిలో విలీనమైంది. ఈ వ్యవస్థల ప్రభావంతో దిగువ ట్రోపో ఆవరణంలో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయిఈ వాతావరణ మార్పుల వల్ల సోమవారం ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు కురవవచ్చని అంచనా. రాయలసీమలోనూ పలుచోట్ల జల్లులు పడే సూచనలు ఉన్నాయి. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఒకటి రెండు చోట్ల గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆదివారం తేలికపాటి వర్షాలు కురవవచ్చని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని అధికారులు హెచ్చరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గడిచిన 24 గంటల్లో అనకాపల్లిలో 4 సెం.మీ., మందసలో 3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయి.

2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు!



ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం

2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం

ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం

ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన

అమరావతి,అక్టోబర్5,సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ పాఠశాలలన్నింటినీ టూ-స్టార్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రస్తుత విద్యా సంవత్సరంలోగా జీరో-స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలన్నింటినీ కనీసం వన్-స్టార్ స్థాయికి చేర్చాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను 4-స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, కనీసం వెయ్యి పాఠశాలలను 5-స్టార్ స్థాయికి చేర్చేలా పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 "లీప్ స్కూళ్లను" అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలో 1,685 వన్-స్టార్... 15,618 టూ-స్టార్... 19,099 త్రీ-స్టార్... 7,172 ఫోర్-స్టార్ పాఠశాలలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలని లోకేశ్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అకడమిక్ సంస్కరణలు పూర్తయినందున, ఇకపై అధికారులు, ఉపాధ్యాయులు పూర్తిగా అభ్యసన ఫలితాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) ద్వారా ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ స్కీమ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. నిరుద్యోగ యువతను "నైపుణ్యం పోర్టల్" పరిధిలోకి తీసుకువచ్చి, ఏఐ సాంకేతికత ద్వారా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించాలన్నారు. సీడాప్, ఓంక్యాప్‌ల ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మానవ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్

2.0 పనులు ప్రారంభం



ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్ 2.0 పనులు ప్రారంభం
సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ చేతుల మీదుగా శ్రీకారం
రూ. 30,156 కోట్లతో రాష్ట్రవ్యాప్త తాగునీటి పథకం
27 లక్షల గ్రామీణ కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు లక్ష్యం
గండికోట నుంచి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు నీరు

అమరావతి,అక్టోబర్5సామాన్యుడి అస్త్రం

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ 2.0 – అమరజీవి జలధార' పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేడు లాంఛనంగా ప్రారంభించారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో రూ. 30,156 కోట్ల భారీ వ్యయంతో ఈ బృహత్తర పథకానికి వారు శ్రీకారం చుట్టారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు కొత్తగా కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా గండికోట రిజర్వాయర్ నుంచి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లోని ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించిన సమగ్ర తాగునీటి పథకం పనులను కూడా వారు ప్రారంభించారు.ఈ పనుల ప్రారంభానికి గుర్తుగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కలిసి మొత్తం 13 శిలాఫలకాలను ఆవిష్కరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం వారు బహిరంగ సభలో పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ర్యాంపుపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కలిసి నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు.



రాయలసీమ పౌరుషమంటే

గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి



రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదని, అభివృద్ధి అని పవన్ కల్యాణ్ వ్యాఖ్య
ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం
గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి
ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ

అమరావతి,అక్టోబర్5,సామాన్యుడి అస్త్రం

"యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొడవలకు, పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఈ నేల రూపురేఖలను అభివృద్ధి పథంలో మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.30,156 కోట్ల విలువైన 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఈ బృహత్తర తాగునీటి పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని పవన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3.27 కోట్ల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో 24,601 ఆవాసాల్లో 50,315 పనులను ఈ పథకం కింద చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'హర్ ఘర్ జల్ – జలజీవన్ మిషన్'కు 2019-24 మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వం తూట్లు పొడిచింది. రూ.26,000 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపి, ఐదేళ్లలో కేవలం రూ.2,700 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ప్రజల తాగునీటి కష్టాలను ఏమాత్రం పట్టించుకోలేదు" అని దుయ్యబట్టారు.2024లో ఈ పథకం ముగిసిపోవాల్సిన తరుణంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు సి.ఆర్. పాటిల్, నిర్మలా సీతారామన్‌లను కలిసి విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. వారి సహకారంతో ఈ పథకాన్ని 2028 వరకు పొడిగించుకుని, పనులను వేగవంతం చేశామని తెలిపారు. "గత ప్రభుత్వం ఖర్చు చేయగా మిగిలిన పనులతో పాటు, ఇప్పటికే మేము రూ.4,500 కోట్ల విలువైన పనులను పూర్తి చేశాం. మీరు మాపై ఉంచిన నమ్మకమే మాకు శ్రీరామరక్ష" అని పవన్ పేర్కొన్నారు.తమది కక్షసాధింపుల ప్రభుత్వం కాదని, ప్రజాభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుందని పవన్ స్పష్టం చేశారు. "దశాబ్దాలుగా తాగునీటి సమస్యతో అల్లాడుతున్న పులివెందుల నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పథకాలకు రూ.280 కోట్లు కేటాయించి 7 మండలాల్లోని 299 గ్రామాలకు నీరందిస్తున్నాం. అలాగే, వైసీపీ ఎంపీ ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, పాడేరు నియోజకవర్గాల్లో రూ.2,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. మాకు పార్టీలు కాదు, ప్రజల సమస్యలే ముఖ్యం" అని ఉద్ఘాటించారు.గత ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి మద్దతిచ్చారనే కారణంతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని తాళ్లమాపురం గ్రామ ప్రజలను నాటి శాసనసభ్యుడు తీవ్రంగా అవమానించారని, వారి వినతిపత్రాన్ని కళ్లెదుటే నలిపి పడేశారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాల అభివృద్ధి కోసం తక్షణమే రూ.3.5 కోట్లతో సీసీ రోడ్లు, తాగునీటి పథకాలను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించారు.రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మౌలిక వసతులను కల్పిస్తున్నామని గణాంకాలతో వివరించారు. "రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2024 వరకు నిర్మించిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్ల సామర్థ్యానికి అదనంగా 50 శాతం నుంచి 175 శాతం వరకు కేవలం ఈ ఐదేళ్లలోనే నిర్మించబోతున్నాం" అని తెలిపారు. నీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అయితే, దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి



కడప టికెట్ కోసం రూ.40 కోట్ల సుపారీ ఇచ్చారని జగన్‌పై తీవ్ర ఆరోపణలు
రాయలసీమ, ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు
పల్లె పండుగ 3.0, జలజీవన్ మిషన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ

అమరావతి,అక్టోబర్5,సామాన్యుడి అస్త్రం

సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు సంస్థలన్నీ ఆధారాలతో తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మౌనం వహించడం ఆయన నేరాన్ని అంగీకరించడమేనని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కడప ఎంపీ టికెట్ కోసం ఏకంగా రూ.40 కోట్ల సుపారీ ఇచ్చి సొంత కుటుంబాన్నే బలితీసుకున్న చరిత్ర జగన్‌ది కాదా అని సూటిగా ప్రశ్నించారు.
ఈడీ, సీబీఐ వంటి సంస్థలు దర్యాప్తును వేగవంతం చేస్తుంటే, సమాధానం చెప్పలేక జగన్ ముఖం చాటేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని ఈ కేసును నీరుగార్చారని, పులివెందులలోకి కేంద్ర దర్యాప్తు అధికారులు రాకుండా అడ్డుకున్నది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన ఆరోపించారు.

అభివృద్ధి, సంక్షేమంలో కూటమి ప్రభుత్వం పరుగులు

ఒకవైపు వైసీపీ విధ్వంసకర రాజకీయాలకు పాల్పడుతుంటే, తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసి 61.60 లక్షల కుళాయిల ద్వారా 27.36 లక్షల కుటుంబాలకు తాగునీరు అందించే 'జలజీవన్ మిషన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. 'పల్లె పండుగ 3.0' కింద రూ.1,185 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం ముమ్మరంగా సాగుతోందన్నారు. పీఎంఏవై గ్రామీణ్ 2.0 ద్వారా రాష్ట్రంలో రూ.7,170 కోట్లతో పేదలకు మూడు లక్షల పక్కా ఇళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం సెంటున్నర స్థలం పేరుతో భూదందాలకు పాల్పడితే, తాము పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

రాయలసీమ సాగునీటి కష్టాలను తీర్చడానికి ఎన్టీఆర్ హంద్రీ-నీవా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే, చంద్రబాబు తన పాలనలో నిధులు కేటాయించి కుప్పం వరకు కృష్ణా జలాలను తీసుకువచ్చారని రాంప్రసాద్ రెడ్డి గుర్తుచేశారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాను కలుపుకొని పది జిల్లాలను 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. హైదరాబాద్‌లో ఐఎస్‌బీని ఏర్పాటు చేసిన స్ఫూర్తితో, మంత్రి నారా లోకేశ్ చొరవతో దేశంలోనే తొలిసారిగా 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'ను రాష్ట్రానికి తీసుకువస్తున్నామని వెల్లడించారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట

తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బీసీలకు అండగా నిలుస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు, అధిక స్థానాలను కేటాయించడానికి కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో దౌర్జన్యాలతో స్థానిక సంస్థలను కైవసం చేసుకున్నారని, ఇప్పుడు చట్టబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని అన్నారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలన, అభివృద్ధి, మెరుగైన శాంతిభద్రతలే తమకు శ్రీరామరక్ష అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి చంద్రబాబుకు ఘన విజయాన్ని కానుకగా అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

నెల్లూరు జిల్లాలో అద్భుత సన్నివేశం..

నెల్లూరు జిల్లా మనుబోలులోని కాశీ విశ్వనాథ ఆలయంలో ఘటన
ప్రదక్షిణ తర్వాత ఆలయంలోని పుట్టలోకి వెళ్లిన నాగుపాములు
గతంలోనూ ఇదే ఆలయంలో పలుమార్లు కనిపించిన నాగసర్పాలు

అమరావతి,అక్టోబర్5సామాన్యుడి అస్త్రం

నెల్లూరు జిల్లాలో ఓ శివాలయంలో నేడు అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. మనుబోలు బీసీ కాలనీ సమీపంలోని శ్రీకాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ఈరోజు ఉదయం మూడు నాగుపాములు శివలింగం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ కనిపించాయి. శివలింగాన్ని చుట్టుకొని, కొద్దిసేపు అక్కడే పడగవిప్పి ఉన్న సర్పాలను చూసి భక్తులు ఆశ్చర్యపోయారు. అనంతరం ఆ మూడు పాములు ఆలయంలోనే ఉన్న పుట్టలోకి వెళ్లిపోయాయి.ఈ అరుదైన దృశ్యాన్ని కొందరు భక్తులు తమ ఫోన్లలో వీడియో తీయడంతో అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. శివుడికి ప్రీతిపాత్రమైన సోమవారం రోజే ఇలా మూడు నాగసర్పాలు కనిపించడం దైవ సంకేతంగా భక్తులు భావిస్తున్నారు.ఈ ఆలయంలో నాగుపాములు కనిపించడం ఇదే మొదటిసారి కాదు.

ఆందోళన సమస్యలకు కేవలం జన్యువులే కాదు, ఇతర అనేక అంశాలు కూడా కారణమే.. అధ్యయనంలో వెల్లడి..



ఆందోళన సమస్యలు ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, వాటి వెనుక ఉన్న జీవశాస్త్ర సంబంధిత కారణాలను అర్థం చేసుకునేందుకు శాస్త్రవేత్తలు విస్తృతంగా పరిశోధనలు చేస్తున్నారు. తాజాగా నిర్వహించిన ఓ భారీ అధ్యయనం ఆందోళన లక్షణాలకు సంబంధించి మానవ జన్యుక్రమంలో 74 ప్రాంతాలను గుర్తించింది. వీటిలో 39 ప్రాంతాలు తొలిసారిగా ఆందోళనతో సంబంధం ఉన్నవిగా గుర్తించబడటం విశేషం. ఈ పరిశోధనను ఆందోళనకు సంబంధించిన జన్యు ప్రభావాలపై ఇప్పటివరకు లభించిన అతిపెద్ద ఆధారాల్లో ఒకటిగా భావిస్తున్నారు. ఈ అధ్యయనంలో యూరోపియన్ వంశావళికి చెందిన 6.93 లక్షల మందికి పైగా వ్యక్తుల జన్యు సమాచారాన్ని విశ్లేషించారు. ఆందోళన లక్షణాల తీవ్రతను జన్యు మార్పులతో పోల్చి పరిశీలించిన పరిశోధకులు, కొన్ని ప్రత్యేక జన్యు భేదాలు ఎక్కువ స్థాయిలో ఆందోళన లక్షణాలు కలిగిన వారిలో అధికంగా కనిపిస్తున్నాయని గుర్తించారు. దీనికోసం జీనోమ్ వైడ్ అసోసియేషన్ స్టడీ (+ఔూూ) అనే పరిశోధనా పద్ధతిని ఉపయోగించారు. ఈ విధానం ద్వారా ఒక వ్యాధి లేదా లక్షణంతో సంబంధం ఉన్న జన్యు మార్పులను గుర్తించవచ్చు.

లక్షణాలు కూడా ముఖ్యమే..

సాధారణంగా ఒక వ్యక్తికి ఆందోళన వ్యాధి ఉందా లేదా అనే కోణంలో మాత్రమే గత అధ్యయనాలు సాగాయి. అయితే ఈ పరిశోధనలో లక్షణాల తీవ్రతను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, సాధారణ ఒత్తిడి నుంచి తీవ్రమైన ఆందోళన రుగ్మత వరకు ఉండే జీవశాస్త్ర సంబంధిత నిరంతర ప్రక్రియను అర్థం చేసుకునే అవకాశం లభించిందని పరిశోధకులు తెలిపారు. పరిశోధన ఫలితాలు జన్యువులు ఆందోళన ప్రమాదాన్ని ప్రభావితం చేయగలవని సూచిస్తున్నప్పటికీ, అవే అంతిమ నిర్ణయకాలు కాదని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. జీవిత అనుభవాలు, సామాజిక పరిస్థితులు, మానసిక అంశాలు కూడా వ్యక్తిలో ఆందోళన అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల జన్యుపరంగా అధిక ప్రమాదం ఉన్న ప్రతి ఒక్కరికీ ఆందోళన సమస్యలు వస్తాయని చెప్పలేం. అలాగే జన్యుపరంగా తక్కువ ప్రమాదం ఉన్న వ్యక్తులకు కూడా ఆందోళన ఏర్పడే అవకాశం ఉంటుంది.

పర్యావరణ, సామాజిక అంశాలు సైతం..

ఇటీవలి కాలంలో ఆందోళన కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, దీనికి ప్రధాన కారణం పర్యావరణ, సామాజిక అంశాలేనని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఎందుకంటే జన్యువులు తరతరాల మధ్య పెద్దగా మారవు. కాబట్టి సమాజంలో ఆందోళన స్థాయిలను తగ్గించాలంటే జీవనశైలి, సామాజిక ఒత్తిళ్లు, పర్యావరణ పరిస్థితులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అదే సమయంలో జన్యుపరమైన ప్రమాదాన్ని అర్థం చేసుకోవడం ద్వారా పర్యావరణ ప్రభావాలకు ఎక్కువగా స్పందించే వ్యక్తులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. భవిష్యత్తులో ఇది మరింత సమర్థవంతమైన నివారణ చర్యలు, వ్యక్తిగతీకరించిన చికిత్సా విధానాల అభివృద్ధికి దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అధ్యయనంలో పీసీఎల్‌వో, ఎస్‌వోఆర్‌సీఎస్3 వంటి కొన్ని జన్యువులు ఆందోళనతో సంబంధం కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఈ జన్యువులు ముఖ్యంగా మెదడు కణజాలంలో చురుకుగా పనిచేస్తూ, నాడీకణాల మధ్య సమాచార మార్పిడిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో ఆందోళనకు మెదడు పనితీరుతో ఉన్న సంబంధంపై మరింత స్పష్టత లభించింది.

శారీరక వ్యాధులు కూడా..

అలాగే సాధారణ జన్యు భేదాలు వ్యక్తుల మధ్య ఆందోళన లక్షణాల తీవ్రతలో కనిపించే తేడాల్లో సుమారు 6 శాతం వరకు మాత్రమే కారణమవుతున్నాయని పరిశోధకులు గుర్తించారు. మిగిలిన ప్రభావం పర్యావరణ అంశాలు, జన్యు-పర్యావరణ పరస్పర చర్యలు, ఇంకా గుర్తించని ఇతర జన్యు ప్రభావాల వల్ల ఉంటాయని వారు పేర్కొన్నారు. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఆందోళనకు మానసిక ఆరోగ్య సమస్యలతోపాటు కొన్ని శారీరక వ్యాధులతో కూడా జన్యుపరమైన సంబంధం ఉన్నట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. డిప్రెషన్, ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్, దీర్ఘకాలిక నొప్పి, గుండె సంబంధిత వ్యాధులు, ఎండోమెట్రియోసిస్, మైగ్రేన్ వంటి సమస్యలతో ఆందోళనకు గణనీయమైన జన్యు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు.

చికెన్‌ను కడుగుతున్నారా?.. నిపుణులు ఏం చెబుతున్నారో చూడండి!

వంట చేసే ముందు పచ్చి చికెన్‌ను నీళ్ల కింద శుభ్రంగా కడగడం చాలా ఇళ్లలో ఒక సాధారణ అలవాటు. ఇలా చేస్తే చికెన్ శుభ్రపడుతుందని చాలామంది నమ్ముతారు. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి మేలు చేయడం కంటే ఎక్కువ కీడు చేస్తుందని, ఇది అత్యంత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఢిల్లీకి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అలోక్ చోప్రా ఈ విషయంపై ఇటీవలే ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేశారు.

ఎందుకు ప్రమాదకరం?

కోడి మాంసంపై సాల్మొనెల్లా (, కాంపిలోబ్యాక్టర్ (వంటి హానికరమైన బ్యాక్టీరియాలు సహజంగానే ఉంటాయి. చికెన్‌ను పంపు కింద పెట్టి కడిగినప్పుడు, నీటి ధార మాంసంపై పడి తుంపరలుగా వెదజల్లుతుంది. ఈ నీటి తుంపరల ద్వారా బ్యాక్టీరియా గాలిలోకి చేరి, వంటగదిలోని సింక్, వంటగట్టు, కత్తిపీట, పాత్రలు, పక్కనే ఉన్న పండ్లు, కూరగాయలు వంటి ఇతర ఆహార పదార్థాలపై వ్యాపిస్తుంది. దీనిని క్రాస్-కంటామినేషన్ (ఒకచోటు నుంచి మరోచోటికి వ్యాపించడం) అంటారు. దీనివల్ల తెలియకుండానే అనారోగ్యం బారిన పడే ప్రమాదం పెరుగుతుంది.

అమెరికాకు చెందిన సీడీసీ, యూఎస్‌డీఏ వంటి ప్రముఖ ఆరోగ్య సంస్థలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. చికెన్‌ను కడగడం వల్ల బ్యాక్టీరియా నశించదని, కేవలం ఒకచోటి నుంచి మరోచోటికి వ్యాపిస్తుందని చెబుతున్నాయి.

మరి చికెన్‌ను సురక్షితంగా వండటం ఎలా?

చికెన్‌ను శుభ్రపరచడానికి నీళ్లు, నిమ్మరసం, వెనిగర్ వంటివి ఏవీ పనిచేయవు.

ఆఫీసుల్లో ఉత్సాహంగా పనిచేయాలంటే..

ఈ ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను తినండి..



రోజంతా కార్యాలయంలో పని చేసే చాలామందికి మధ్యాహ్నం తర్వాత అలసట, ఏకాగ్రత తగ్గడం, మళ్లీ మళ్లీ కాఫీ లేదా టీ తాగాలనిపించడం వంటి సమస్యలు వస్తుంటాయి. దీనికి ప్రధాన కారణాల్లో ఒకటి సరైన స్నాక్స్‌ను ఎంచుకోకపోవడమేనని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. శరీరానికి స్థిరమైన శక్తిని అందించే ఆరోగ్యకరమైన చిరుతిండ్లు తీసుకుంటే మధ్యాహ్నం వచ్చే ఎనర్జీ క్రాష్‌ను నివారించవచ్చని సూచిస్తున్నారు. చాలామంది కార్యాలయానికి చేరుకున్న వెంటనే ఆకలి వేయడంతో కాఫీ లేదా టీతోపాటు బిస్కెట్లు, చిప్స్ వంటి అధిక చక్కెర, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాలను తీసుకుంటారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచి, కొద్ది సేపటికే వేగంగా తగ్గిస్తాయి. దీంతో శరీరంలో శక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత కోల్పోవడం, మళ్లీ కాఫీ లేదా తీపి పదార్థాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది.

స్థిరంగా శక్తిని అందించేవి మేలు..

పోషకాహారం, మెదడు పనితీరుపై జరిగిన పరిశోధనల ప్రకారం, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాల కంటే స్థిరంగా శక్తిని అందించే స్నాక్స్‌ను ఎంచుకోవడం వల్ల శరీరం, మెదడు రెండూ చురుకుగా పనిచేస్తాయి. ఇందుకోసం ఖరీదైన సూపర్‌ఫుడ్స్ కొనాల్సిన అవసరం లేదని, మన ఇంట్లోనే లభించే భారతీయ ఆహార పదార్థాలతో కూడా ఆరోగ్యకరమైన చిరుతిండ్లు తయారు చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. స్నాక్స్ తీసుకునేటప్పుడు ఒక ముఖ్యమైన నియమాన్ని పాటించాలని సూచిస్తున్నారు. కార్బోహైడ్రేట్లను ఒంటరిగా తీసుకోవడం కంటే వాటికి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు లేదా ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలను జతచేయడం మంచిది. ఇలా చేస్తే రక్తంలో చక్కెర నెమ్మదిగా విడుదలై, శక్తి ఎక్కువసేపు నిలిచి ఉంటుంది. దీంతో ఆకలి త్వరగా వేయకుండా ఉండటంతోపాటు మెదడుకు కూడా నిరంతర శక్తి అందుతుంది.

ప్రోటీన్లు, ఫైబర్ ఉండేలా..

బిస్కెట్లకు బదులుగా చిన్న గిన్నె కాల్చిన శనగలను ప్లెయిన్ గ్రీక్ యోగర్ట్‌తో కలిపి తీసుకోవచ్చు. ఇందులో ప్రోటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉండి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. కూల్‌డ్రింక్స్ లేదా ప్యాకెట్ జ్యూస్‌లకు బదులుగా కొబ్బరి నీరు లేదా మజ్జిగ తాగడం మంచి ఎంపిక. ఇవి శరీరానికి ద్రవాలు, ఎలక్ట్రోలైట్లు అందించి వేసవిలో కూడా తాజాగా ఉంచుతాయి. చిప్స్, భుజియా వంటి అధిక ఉప్పు, నూనె ఉన్న చిరుతిండ్లకు బదులుగా బాదం, వాల్‌నట్స్, పల్లీలు వంటి కాల్చిన లేదా ఎయిర్ ఫ్రై చేసిన మిశ్రమ నట్స్‌ను తీసుకోవచ్చు. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్, ఫైబర్‌ను అందించి శక్తిని ఎక్కువసేపు నిలుపుతాయి. రోజువారీ ఆహారంలో చిన్నచిన్న మార్పులు చేయడం ద్వారా మధ్యాహ్నం వచ్చే అలసటను తగ్గించుకోవచ్చు. అధిక కాఫీ లేదా టీపై ఆధారపడకుండా, సమతుల్య పోషకాలు ఉన్న స్నాక్స్‌ను ఎంచుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా, ఏకాగ్రతతో పని చేయడం సులభమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

అధిక బరువును తగ్గించడంలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..

మొలకలు లేదా ఉడికించిన శనగలు..?



కొవ్వు తగ్గించుకోవాలని ప్రయత్నిస్తున్నవారు ఆహారంలో ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండే పదార్థాలను చేర్చాలని నిపుణులు సూచిస్తుంటారు. అలాంటి ఆహారాల్లో మొలకలు (స్ప్రౌట్స్), ఉడికించిన శనగలు (బాయిల్డ్ చనా) రెండూ ప్రముఖమైనవి. ఇవి రెండూ పోషకాలతో నిండినవే అయినప్పటికీ, బరువు తగ్గడంలో ఒక్కోటి ఒక్కో విధంగా ఉపయోగపడుతుంది. కాబట్టి ఏది మంచిదనే దానికంటే, వ్యక్తిగత అవసరానికి అనుగుణంగా ఏది ఎప్పుడు తీసుకోవాలన్నది తెలుసుకోవడం ముఖ్యమని నిపుణులు తెలియజేస్తున్నారు. మొలకలు తక్కువ కేలరీలను కలిగి ఉండటంతోపాటు ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా అందిస్తాయి. మొలకలు తయారయ్యే ప్రక్రియలో పప్పుధాన్యాల పోషక విలువ పెరగడమే కాకుండా అవి శరీరంలో సులభంగా జీర్ణమవుతాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచి, తక్కువ ఆహారంతోనే కడుపు నిండిన భావన కలిగిస్తాయి.

ఎందులో ఏయే పోషకాలు ఉంటాయి..

అమెరికా వ్యవసాయ శాఖ (ఖూణూా) వివరాల ప్రకారం ఒక కప్పు (సుమారు 202 గ్రాములు) మొలకల్లో దాదాపు 14.2 గ్రాముల ప్రోటీన్, 15.4 గ్రాముల ఫైబర్ లభిస్తాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే పచ్చి మొలకలు కొంతమందిలో గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు కారణమవుతాయి. అందువల్ల వాటిని స్వల్పంగా ఆవిరిలో ఉడికించి లేదా తేలికగా వండి తినడం మంచిది. ఉదయం అల్పాహారంగా, మధ్యాహ్నానికి ముందు స్నాక్‌గా లేదా వ్యాయామానికి ముందు తీసుకుంటే శక్తినిస్తూ కడుపుకు భారంగా అనిపించదు. రాత్రివేళ పచ్చి మొలకలు తినడం తగ్గించడం మంచిది. ఉడికించిన శనగలు కూడా బరువును తగ్గించే ఆహారాల్లో ముఖ్యమైనవి. వీటిలో ప్రోటీన్, ఫైబర్‌తోపాటు నెమ్మదిగా జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్లు ఉండటంతో ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తాయి. దీంతో మధ్యలో చిరుతిండి తినాలనే కోరిక తగ్గి, మొత్తం కేలరీల తీసుకునే పరిమాణం తగ్గే అవకాశం ఉంటుంది. ఖూణూా ప్రకారం 100 గ్రాముల ఉడికించిన శనగల్లో సుమారు 9 గ్రాముల ప్రోటీన్, 8 గ్రాముల ఫైబర్, 2.6 గ్రాముల ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ నెమ్మదిగా సాగి, రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా సహాయపడతాయి. దీంతో భోజనం చేసిన తర్వాత కూడా ఎక్కువసేపు తృప్తిగా ఉంటుంది.

ఏవి ఉత్తమం..

శనగలను బాగా నానబెట్టి పూర్తిగా ఉడికించి తింటే జీర్ణం సులభతరమవుతుంది. వీటిని సలాడ్‌లు, చాట్‌లు లేదా ఇతర వంటకాలతో కలిపి తినవచ్చు. మధ్యాహ్న భోజనంలో, సాయంత్రం స్నాక్‌గా లేదా వ్యాయామం అనంతరం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. బరువు తగ్గడంలో మొలకలు, ఉడికించిన శనగలు రెండూ ఉపయోగకరమైనవే. తక్కువ కేలరీలతో తేలికైన ఆహారం కావాలనుకునేవారికి మొలకలు మంచి ఎంపిక. ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండే, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం కావాలనుకుంటే ఉడికించిన శనగలు అనుకూలంగా ఉంటాయి. ఒకదానికే పరిమితం కాకుండా వారంలో కొన్ని రోజులు మొలకలు, మరికొన్ని రోజులు ఉడికించిన శనగలు తీసుకోవడం ద్వారా రెండింటి పోషక ప్రయోజనాలను పొందవచ్చు. సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామంతో కలిపి ఈ రెండింటినీ ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యకరంగా బరువు తగ్గే అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు సూచిస్తున్నారు.

బరువు పెరుగుతామనే భయంతో అన్నాన్ని పూర్తిగా మానేయాల్సి పనిలేదు.. ఏం చేయాలంటే..?

కొంతమంది బరువు తగ్గాలనే ఉద్దేశంతో అన్నాన్ని పూర్తిగా మానేస్తుంటారు. అయితే తరతరాలుగా భారతీయుల ఆహారంలో భాగంగా ఉన్న బియ్యానికి భయపడాల్సిన అవసరం లేదని, సరైన పరిమాణంలో తీసుకుంటే అది ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారంలో భాగమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆహారాన్ని పూర్తిగా మానేయడం కంటే సమతుల్యంగా తీసుకోవడమే ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచిస్తున్నారు. బియ్యం ప్రపంచవ్యాప్తంగా అత్యంత విస్తృతంగా వినియోగించే ప్రధాన ధాన్యాల్లో ఒకటి. ఇందులో శరీరానికి అవసరమైన 15కుపైగా ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. బి-విటమిన్లు (థయామిన్, నియాసిన్, విటమిన్ బి6), మెగ్నీషియం, ఫాస్ఫరస్, సెలీనియం వంటి ఖనిజాలతోపాటు కార్బోహైడ్రేట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి ప్రధాన శక్తి వనరులుగా పనిచేస్తాయి.

శరీరానికి స్థిరంగా శక్తి..

బియ్యంలో ఉండే సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు (కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్) నెమ్మదిగా జీర్ణమవుతాయి. దీంతో శరీరానికి శక్తి క్రమంగా విడుదల అవుతుంది. ఇది ఎక్కువసేపు ఉత్సాహంగా ఉండేందుకు, ఆకలి త్వరగా వేయకుండా ఉండేందుకు సహాయపడుతుంది. శుద్ధి చేసిన చక్కెరలు అధికంగా ఉండే ఆహారాల మాదిరిగా ఒక్కసారిగా శక్తి పెరిగి వెంటనే తగ్గిపోవడం (ఎనర్జీ క్రాష్) జరగకుండా రోజంతా స్థిరమైన శక్తిని అందించడంలో బియ్యం ఉపయోగపడుతుంది. అలాగే ఏకాగ్రతను మెరుగుపరచడంలో కూడా తోడ్పడుతుంది. గ్లూటెన్‌కు అలెర్జీ లేదా సున్నితత్వం ఉన్నవారికి బియ్యం మంచి ప్రత్యామ్నాయం.

గోధుమ, బార్లీ, రై వంటి ధాన్యాల్లో ఉండే గ్లూటెన్ కొందరిలో జీర్ణ సంబంధ సమస్యలను కలిగిస్తుంది. అయితే బియ్యంలో సహజంగానే గ్లూటెన్ ఉండదు.

రక్షణ రంగంలో స్వదేశీ సత్తా..

విశాఖలో ఫ్లీట్ సపోర్ట్ షిప్-1ను జలప్రవేశం చేయించిన కేంద్ర మంత్రి

హెచ్ఎస్ఎల్‌లో ఐదో నౌక నిర్మాణానికి శంకుస్థాపన, కొత్త స్లిప్‌వే ప్రారంభం

యుద్ధనౌకలకు సముద్రంలోనే ఇంధనం అందించనున్న భారీ నౌకలు

శక్తి ఇంజిన్ల రెండో ప్రొడక్షన్ లైన్‌తో ధ్రువ్, ప్రచండ్ హెలికాప్టర్ల ఉత్పత్తికి ఊతం

న్యూఢిల్లీ,అక్టోబర్5



రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానంతో సాధిస్తున్న పురోగతికి నిదర్శనంగా మరో కీలక ఘట్టం విశాఖపట్నంలో ఆవిష్కృతమైంది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం ఇక్కడి హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్)లో ఫ్లీట్ సపోర్ట్ షిప్-1 (ఎఫ్ఎస్ఎస్-1)ని లాంఛనంగా జలప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నౌకాదళాధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, రక్షణ ఉత్పత్తి కార్యదర్శి సంజీవ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.భారత నౌకాదళం కోసం మొత్తం ఐదు ఫ్లీట్ సపోర్ట్ షిప్‌లను హెచ్ఎస్ఎల్ నిర్మిస్తుండగా, ఇది వాటిలో మొదటిది. కేవలం 18 నెలల వ్యవధిలోనే స్టీల్ కటింగ్ దశ నుంచి జలప్రవేశం స్థాయికి చేరుకోవడం విశేషం. సుమారు 43,500 టన్నుల బరువుండే ఈ నౌకలు హిందూ మహాసముద్ర ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేసేందుకు వీలుగా యుద్ధనౌకలకు సముద్రంలోనే ఇంధనం, ఆహారం, ఇతర సామగ్రిని అందిస్తాయి. దీంతో నౌకాదళ కార్యాచరణ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ఇదే కార్యక్రమంలో రాజ్‌నాథ్‌సింగ్ ఐదో ఫ్లీట్ సపోర్ట్ షిప్ (ఎఫ్ఎస్ఎస్-5) నిర్మాణానికి కీల్ లేయింగ్ (శంకుస్థాపన) చేశారు.అనంతరం హెచ్ఎస్ఎల్‌లో ఆధునికీకరించిన స్లిప్‌వే-4, 300 టన్నుల సామర్థ్యం గల గోలియత్ క్రేన్‌ను కూడా రాజ్ నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ నూతన సౌకర్యాలతో 45,000 డీడబ్ల్యూటీ వరకు బరువున్న అతిపెద్ద నౌకలను నిర్మించే సామర్థ్యం హెచ్ఎస్ఎల్‌కు లభిస్తుంది.

ఒడిశాలో 2,000వ ఏరో-ఇంజిన్ మైలురాయి

విశాఖ పర్యటన అనంతరం రాజ్‌నాథ్‌సింగ్ ఒడిశాలోని కోరాపుట్‌లో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) కేంద్రాన్ని సందర్శించనున్నారు. అక్కడ హెచ్ఏఎల్ తయారుచేసిన 2,000వ ఏరో-ఇంజిన్‌ను అందించే మైలురాయి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దాదాపు ఆరు దశాబ్దాలుగా దేశ రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు హెచ్ఏఎల్ కోరాపుట్ అందిస్తున్న సేవలకు ఇది గుర్తుగా నిలవనుంది. రూ. 218 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న 'శక్తి' ఇంజిన్ల రెండో ఉత్పత్తి విభాగాన్ని కూడా ఈ సందర్భంగా హైలైట్ చేయనున్నారు. ఈ కొత్త లైన్ ద్వారా ధ్రువ్, ప్రచండ్ వంటి స్వదేశీ హెలికాప్టర్ల ఉత్పత్తి అవసరాలు తీరనున్నాయి. రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునే దేశం స్థాయి నుంచి వాటిని స్వయంగా డిజైన్ చేసి, తయారుచేసే స్థాయికి భారత్‌ను చేర్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ కార్యక్రమాలు నిదర్శనమని రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

స్విస్ అధ్యక్షుడికి మోదీ అదిరిపోయే గిఫ్ట్స్.. ఇండియన్ చీజ్ స్పెషల్!



స్విస్ అధ్యక్షుడికి మోదీ ప్రత్యేక బహుమతులు

మూడు రకాల ఇండియన్ చీజ్‌లు గిఫ్ట్

గుల్మార్గ్ చీజ్‌కు సూపర్ గోల్డ్ అవార్డు

కశ్మీరీ వాల్‌నట్ వాల్ ప్యానెల్ బహూకరణ

భార్యకు కచ్చీ షాల్, సదేలీ బాక్స్

న్యూఢిల్లీ,అక్టోబర్5

స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక బహుమతులు అందించారు. భారత్‌లో తయారైన మూడు రకాల ప్రత్యేక చీజ్‌లతో పాటు కశ్మీరీ వాల్ ప్యానెల్‌ను ఆయనకు బహూకరించారు. స్విట్జర్లాండ్ చీజ్‌కు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందగా.. భారతీయ చీజ్ తయారీ సంప్రదాయాన్ని పరిచయం చేసేలా ఈ బహుమతులను ఎంపిక చేశారు.మోదీ ఇచ్చిన చీజ్‌లలో 'గుల్మార్గ్' ఫ్రెంచ్ స్టైల్ బ్రి చీజ్ కూడా ఉంది. మెత్తగా, క్రీమీగా ఉండే ఈ చీజ్ పాశ్చరైజ్డ్ ఆవు పాలతో తయారవుతుంది. దీనికి 2026లో బ్రెజిల్‌లో జరిగిన 'ముండియల్ డో క్యూజో' పోటీలో సూపర్ గోల్డ్ అవార్డు వచ్చింది.మరో చీజ్ 'కోణార్క్' ఫ్రెంచ్ టోమ్ స్టైల్ చీజ్. మట్టివాసన, రుచికరమైన ఫ్లేవర్‌తో పాటు నిమ్మరసం లాంటి స్వల్ప రుచి ఉంటుంది. దీనికి 2023 వరల్డ్ చీజ్ అవార్డ్స్‌లో గోల్డ్, 2025లో స్విట్జర్లాండ్‌లో జరిగిన పోటీలో సిల్వర్ అవార్డు లభించింది.'యూర్' స్విస్ గ్రూయేర్ స్ఫూర్తితో తయారైన మౌంటెన్ స్టైల్ చీజ్ కూడా మోదీ అందించిన కానుకల్లో ఉంది. దీన్ని ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు పక్వానికి తెచ్చి తయారు చేస్తారు. దీంతో ఇందులో స్వీట్, హెర్బల్ రుచులు వస్తాయి.కశ్మీరీ వాల్ ప్యానెల్‌ను హిమాలయన్ వాల్‌నట్ కలపతో తయారు చేశారు. శతాబ్దాల నాటి కశ్మీరీ చెక్క శిల్పకళను ప్రతిబింబించేలా దీనిపై ప్రకృతి దృశ్యాలు, చెట్లు, మనుషులు, గుర్రాలు, బండ్లు, గ్రామీణ జీవితం వంటి ఆకృతులను చేతితో చెక్కారుపార్మెలిన్ భార్యకు గుజరాత్‌కు చెందిన కచ్చీ షాల్, సదేలీ బాక్స్‌ను మోదీ బహూకరించారు. ఈ బహుమతుల్లో గుజరాత్ నేత కళ, అలంకరణ శిల్పకళ ప్రత్యేకతలు కనిపిస్తాయి.పార్మెలిన్ సోమవారం మూడు రోజుల భారత పర్యటనకు వచ్చారు. మోదీ ఆహ్వానం మేరకు చేపట్టిన ఈ పర్యటన ఆయనకు భారత్‌లో తొలి అధికారిక పర్యటన. అయితే 2026 ఫిబ్రవరిలో ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు వచ్చారు.

అధికార పార్టీలకు అగ్నిపరీక్ష... నేడు ఆరు స్థానాలకు బై పోల్స్



మూడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో పోలింగ్

అందరి దృష్టి పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్‌పైనే

తమిళనాడులో అధికార టీవీకేకు ప్రతిష్మాత్మకం

విభజిత ప్రతిపక్షాల మధ్య ఆసక్తికరంగా మారిన పోటీ

అక్టోబర్ 9న ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ,అక్టోబర్5

దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్న ఆరు ఉప ఎన్నికల పోలింగ్ మరికాసేపట్లో ప్రారంభం కానుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలి ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించి, ఒక స్థానానికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ ఫలితాలు రాబోయే రాజకీయ పరిణామాలకు సంకేతాలుగా నిలుస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.అందరి దృష్టి పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలపైనే కేంద్రీకృతమై ఉంది. ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీకి ఈ ఎన్నికలు కీలకం. ముఖ్యంగా నందిగ్రామ్ స్థానం రాజకీయంగా, భావోద్వేగపరంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల విజయం తర్వాత హత్యకు గురైన ముఖ్యమంత్రి సువేందు అధికారి మాజీ సహాయకుడు చంద్రనాథ్ రాథ్ తల్లి హసిరాణి రాథ్‌ను బీజేపీ ఇక్కడ బరిలోకి దించింది. మరోవైపు ప్రతిపక్షాలు చీలిపోవడం పోటీని మరింత సంక్లిష్టంగా మార్చింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ వర్గం తమ అభ్యర్థిని ఉపసంహరించుకుని కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు మద్దతు ప్రకటించింది. తృణమూల్ మరో వర్గం మహమ్మద్ ఎతేషామూల్ హక్‌ను పోటీలో నిలపగా, సీపీఐ కూడా బరిలో ఉంది.తమిళనాడులోని మధురాంతకం, ధారపురం స్థానాల్లో రాజకీయ సమీకరణాలు భిన్నంగా ఉన్నాయి. ఇక్కడ ఏఐఏడీఎంకే మాజీ ఎమ్మెల్యేలు కె.మరగతం కుమారవేల్, పి.సత్యభామ ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ పార్టీ అయిన టీవీకేలో చేరి, ఆ పార్టీ టికెట్లపై తిరిగి పోటీ చేస్తున్నారు. ఇక్కడ టీవీకే, డీఎంకే, ఏఐఏడీఎంకే, సీపీఐ మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. మధురాంతకంలో 27 మంది, ధారపురంలో 30 మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో ఓట్ల చీలిక ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.వీటితో పాటు పుదుచ్చేరిలోని తట్టన్‌చావడి, అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానాల్లోనూ పోలింగ్ జరుగనుంది. ఆయా ప్రాంతాల్లో అధికార కూటముల బలబలాలకు ఈ ఎన్నికలు పరీక్షగా నిలవనున్నాయి. అక్టోబర్ 9న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. ఈ ఫలితాలు బీజేపీ తన జోరును కొనసాగిస్తుందా? ప్రధాన ప్రతిపక్షంగా ఎవరు నిలుస్తారు? విడిపోయిన ప్రాంతీయ పార్టీలు తమ ప్రాభవాన్ని కాపాడుకోగలవా? అనే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నాయి.

సంజయ్ దత్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం.. అండగా నిలిచిన కాంగ్రెస్

దేశంలో మునుపటి శాంతి కనిపించడం లేదన్న సంజయ్ దత్

సంజయ్ వ్యాఖ్యలకు మద్దతు తెలిపిన కాంగ్రెస్

బీజేపీ పాలనలో ప్రజలకు భద్రత లేదని ఆరోపణ

తన వ్యాఖ్యలు సరదాగా చేసినవని సంజయ్ దత్ వివరణ

ఇక్కడ నచ్చని వారు వెళ్లిపోవచ్చన్న శివసేన నేత

బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారాన్ని రేపాయి. దేశంలో మునుపటిలా శాంతియుత వాతావరణం కనిపించడం లేదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచింది. బీజేపీ ప్రభుత్వాల హయాంలో ప్రజలకు భద్రత కరవైందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అయితే, తన వ్యాఖ్యలు కేవలం సరదా సంభాషణలో భాగమని సంజయ్ దత్ తర్వాత వివరణ ఇచ్చారు.కాంగ్రెస్ నేత నానా పటోలే మాట్లాడుతూ, సంజయ్ దత్ "నికార్సయిన నిజం" పలికారన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో పట్టపగలే హత్యలు జరుగుతున్నాయని, ప్రజలు అభద్రతాభావంతో ఉన్నారని ఆరోపించారు. ప్రజల ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని ఆయన సూచించారు. మరో కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ కూడా సంజయ్ దత్‌కు మద్దతిచ్చారు. ఒత్తిడి కారణంగానే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని, ఆయన మాటలు హృదయాంతరాల నుంచి వచ్చాయని అన్నారు.అయితే, శివసేన (యూబీటీ) అధికార ప్రతినిధి ఆనంద్ దూబే భిన్నంగా స్పందించారు. సంజయ్ దత్ వ్యాఖ్యలను ఆయన మాట్లాడిన సందర్భాన్ని బట్టి అర్థం చేసుకోవాలన్నారు. దేశం శాంతియుతంగానే ఉందని, ఉజ్వల భవిష్యత్తు వైపు సాగుతోందని తెలిపారు. "ఇక్కడ ఏదైనా తప్పుగా అనిపించిన వారు, వేరే చోటికి వెళ్లిపోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.=ఈ వివాదంపై సంజయ్ దత్ ఆదివారం స్పష్టత ఇచ్చారు. శేఖర్ సుమన్ టాక్ షోలో తాను చేసిన వ్యాఖ్యలు సరదా సంభాషణలో భాగమని, ఎవరినీ కించపరిచే ఉద్దేశం లేదని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'గాంధీగిరి' స్ఫూర్తితో ప్రేమ, ఐక్యతను ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఆ వ్యాఖ్యలు చేసినట్లు వివరించారు. గాంధీ జయంతి సందర్భంగా జరిగిన ఈ షోలో, "దేశంలో మునుపటి శాంతి కనిపించడం లేదు. ఆ మంచి రోజులు మళ్లీ రావాలని శివుడిని ప్రార్థిస్తున్నా" అని సంజయ్ దత్ వ్యాఖ్యానించారు.



మమ్మల్ని ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదు సార్!:

కర్ణాటకలో యువ రైతులకు పెళ్లిళ్లు కావడం లేదంటూ డీకేకు ఫిర్యాదు

భూమి, ఇల్లు ఉన్నా అమ్మాయిలు ఇష్టపడటం లేదని యువరైతు ఆవేదన

అమ్మాయిలు ఉద్యోగస్తులే కావాలంటున్నారని ఆరోపణ

దీన్ని ఆరో గ్యారంటీగా స్వీకరించి పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఇది తీవ్రమైన సామాజిక సమస్య అని స్పందించిన డిప్యూటీ సీఎం శివకుమార్

న్యూఢిల్లీ,అక్టోబర్5

కర్ణాటకలో ఓ యువరైతు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు చేసిన ఓ విజ్ఞప్తి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గ్రామాల్లో యువ రైతులకు పెళ్లిళ్లు కావడం లేదని, ఈ తీవ్రమైన సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మైసూరు జిల్లాలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఓ యువరైతు, తమ గోడును నేరుగా డీకే శివకుమార్ ముందుంచారు. "గ్రామాల్లో యువకులకు సొంత ఇళ్లు, పొలాలు ఉండి, కష్టపడి పనిచేస్తున్నా పెళ్లిళ్లు కావడం లేదు. అమ్మాయిలు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు, ఎక్కువ జీతం వచ్చే వారినే కోరుకుంటున్నారు. దీంతో 30, 40 ఏళ్లు దాటినా చాలా మంది బ్రహ్మచారులుగానే మిగిలిపోతున్నారు. ఈ మానసిక వేదనతో కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలు ఇచ్చినట్లే, మా పెళ్లిళ్ల సమస్యను ఆరో గ్యారంటీగా భావించి పరిష్కరించాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.యువరైతు వినతికి డీకే శివకుమార్ మొదట ఆశ్చర్యపోయినా, ఆ తర్వాత అతడు చెప్పేది శ్రద్ధగా విన్నారు. సభలో కొందరు నవ్వడంతో, ఇది నవ్వుకోవాల్సిన విషయం కాదని, తీవ్రమైన సామాజిక సమస్య అని వారికి సూచించారు.



‘బ్లడీ రోమియో’లో నాయికగా?

‘ది ప్యారడైజ్’ చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్‌ని దక్కించుకున్న హీరో నాని తదుపరి సినిమా ‘బ్లడీ రోమియో’ కోసం సిద్ధమవుతున్నారు. సుజీత్ దర్శకత్వంలోస్టైలిష్ గ్యాంగ్‌స్టర్, రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కనుంది. త్వరలో ఈ సినిమా పట్టాలెక్కనుంది. ప్రస్తుతం కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం పలువురు అగ్ర హీరోయిన్ల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. మీనాక్షి చౌదరి పేరు ప్రముఖంగా వినిపించింది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ కథానాయికగా ఖరారైందని తెలిసింది.దర్శకుడు సుజీత్ డిజైన్ చేసిన పాత్రకు ఆమె పర్‌ఫెక్ట్ ఛాయిస్ అవుతుందని భావించిన మేకర్స్ ఆమె వైపే మొగ్గు చూపిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయంలో మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ‘కన్నప్ప’ చిత్రంతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రీతి ముకుందన్. ఈ మధ్యకాలంలో బ్లాస్ట్, ఇదయం మురళి వంటి తమిళ చిత్రాలతో విజయాలను తన ఖాతాలో వేసుకున్నది. ఒకవేళ ‘బ్లడీ రోమియో’లో ఆమె కథానాయికగా ఖరారైతే తెలుగులో ఈ భామ కెరీర్‌కు మరింత ఊపునిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.



ఆ దాడులకు నాకు సంబంధం లేదు..

తన పేరును ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ సోదాలతో ముడిపెడుతూ వస్తున్న వార్తలపై బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్ తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఆ సోదాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వాస్తవాలను నిర్ధారించుకోకుండా కొన్ని మీడియా సంస్థలు, ఆన్‌లైన్ రిపోర్టర్లు వార్తలను సంచలనం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు”కొందరు ఆన్‌లైన్ రిపోర్టర్లు, కొన్ని ప్రధాన మీడియా సంస్థల్లో వాస్తవాలను నిర్ధారించుకోకుండా వార్తలను సంచలనం చేసే ధోరణి పెరుగుతుండటం బాధాకరం. అందుకే ఒకేసారి అందరికీ స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. ఆ సోదాలు నాకు సంబంధించినవి కావు” అని రకుల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.



వెంకీ-త్రివిక్రమ్ ‘ఆదర్శ కుటుంబం’ అక్టోబరు 9న రావడంలేదు..



వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబో చిత్రం ‘ఆదర్శ కుటుంబం’ విడుదల వాయిదా షూటింగ్, పాటల చిత్రీకరణ పూర్తి కాకపోవడమే కారణమని ప్రకటన క్వాలిటీ విషయంలో రాజీ పడేది లేదన్న నిర్మాత నాగవంశీ

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘ఆదర్శ కుటుంబం’ సినిమా విడుదల వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఈ సినిమా అక్టోబర్ 9న థియేటర్లలోకి రావాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు నిర్మాత నాగవంశీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఆకస్మిక పరిణామంతో వెంకటేశ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.సినిమా వాయిదాకు గల కారణాలను నిర్మాత నాగవంశీ స్పష్టంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ.. “సినిమాకు సంబంధించిన తుది దశ పనులు ఇంకా పూర్తి కాలేదు. మరో రెండు, మూడు పాటల చిత్రీకరణతో పాటు, కొన్ని కీలక సన్నివేశాల షూటింగ్ కూడా మిగిలి ఉంది. వీటికి తోడు ప్రచార కార్యక్రమాలను కూడా ప్రారంభించాల్సి ఉంది. ఈ పనులన్నీ పూర్తి చేయడానికి కనీసం రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుంది.. సోషల్ మీడియాలో ఎవరూ వేలెత్తి చూపకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాం” అని తెలిపారు.నిర్ణయించిన తేదీకే విడుదల చేయాలనే తొందరలో నాణ్యతతో రాజీ పడలేమని నాగవంశీ పేర్కొన్నారు. “ప్రేక్షకులతో పాటు మేం కూడా థియేటర్‌లో సినిమా ఫైనల్ కాపీ చూడటం మాకు ఇష్టం లేదు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న కాపీనే థియేటర్లకు అందిస్తాం. సినిమా నాణ్యతకే మా మొదటి ప్రాధాన్యత. అందుకే పూర్తి సంతృప్తిగా అన్ని పనులు ముగించుకుని, కొత్త విడుదల తేదీని ప్రకటిస్తాం” అని ఆయన వివరించారు. ప్రస్తుతం చిత్ర బృందం మిగిలి ఉన్న పనులను వేగంగా పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. అయితే పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని అక్టోబర్ 30న విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మొత్తానికి, భారీ అంచనాలతో ఎదురుచూస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు మరికొంత కాలం వేచి చూడక తప్పదు.

డీప్‌ఫేక్ అకౌంట్లపై ‘మా’ సీరియస్..



తెలుగు చిత్ర పరిశ్రమను లక్ష్యంగా చేసుకుని డీప్‌ఫేక్ వీడియోలు, నెగెటివిటీని వ్యాప్తి చేస్తున్న సోషల్ మీడియా ఖాతాలు, నెట్‌వర్క్‌ల వివరాలను సేకరిస్తున్నామని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడు మంచు విష్ణు వెల్లడించారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం కోసం పరిశ్రమలోని కీలక విభాగాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఇటీవల వెలుగులోకి వచ్చిన ఏఐ డీప్‌ఫేక్ వీడియో ఘటనపై మంచు విష్ణు స్పందిస్తూ, దీనిని ఒకరిద్దరికి సంబంధించిన సమస్యగా కాకుండా, మొత్తం పరిశ్రమకు ఇది ఒక హెచ్చరికగా భావించాలని అన్నారు. హీరో రామ్ పోతినేని వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. “వారికి ముఖం లేదు, అందుకే భయం లేదు” అని, ఇలాంటి వారిని కట్టడి చేయాలంటే ఆన్‌లైన్ ఖాతాలకు ఆధార్‌తో అనుసంధానించే అంశంపై చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. దీని ద్వారా ఆన్‌లైన్‌లో జవాబుదారీతనం పెరుగుతుందని ఆయన సూచించారు.కొందరు నటుల ఫొటోలతో ఫ్యాన్ పేజీల రూపంలో నకిలీ ఖాతాలు సృష్టించి, వాటి ద్వారా ద్వేషాన్ని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని విష్ణు విమర్శించారు. ఈ నెగెటివిటీలో కొంత పరిశ్రమలోపలి నుంచే వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఖాతాలు, వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై ‘మా’ పూర్తి సమాచారాన్ని సేకరిస్తోందని, తగిన ఆధారాలతో చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని స్పష్టం చేశారుడీప్‌ఫేక్‌లు, సైబర్‌బుల్లీయింగ్, సినిమాలపై ఉద్దేశపూర్వకంగా చేసే నెగెటివ్ ప్రచారాలను ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన, శాశ్వత వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందని విష్ణు నొక్కిచెప్పారు.

మెగా క్రేజీ అప్‌డేట్.. చిరంజీవి ‘కాకా’లో కీలకపాత్రలో బాలీవుడ్ దర్శకనటుడు

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న కొత్త చిత్రం ‘కాకా’లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఓ అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చేరికతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. తాజాగా అనురాగ్ కశ్యప్ కూడా షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఆయనతో పాటు ఇతర ప్రధాన నటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. విలక్షణమైన, పవర్‌ఫుల్ పాత్రలకు పెట్టింది పేరైన అనురాగ్ కశ్యప్, మెగాస్టార్ చిరంజీవి మధ్య తెరపై వచ్చే ముఖాముఖి సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు అంచనా వేస్తున్నారు. “ది వరల్డ్ ఆఫ్ కాకా జస్ట్ గాట్ బెడ్డియర్” అంటూ చిత్రబృందం చేసిన ప్రకటన ఈ అంచనాలకు మరింత బలం చేకూర్చింది.’వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న ‘కాకా’ సినిమాపై మొదటి నుంచే భారీ ఆసక్తి నెలకొని ఉంది. ఇప్పటికే చిరంజీవి పుట్టినరోజున విడుదలైన ‘కాకా’ టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఇప్పుడు అనురాగ్ కశ్యప్ చేరికతో ఈ ప్రాజెక్ట్ మరింత క్రేజీగా మారింది. ఈ చిత్రంలో అనశ్వర రాజన్ కూడా నటిస్తుండగా, మరికొందరు ప్రముఖ నటీనటులు కూడా భాగం కానున్నారు.కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె నారాయణ ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు.



తమన్ సంగీతం అందిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.